సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 21 ఏప్రిల్ 2024 పేజీలు 9

## నా విజయంలో

# కుల సంఘాల పాత్ర కీలకం

### కేంద్రమంత్రి, భాజపా అధ్యక్షులు కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ విజయం వెనుక కుల సంఘాల పాత్ర కీలకంగా ఉంటుందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన కుల సంఘాల సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల సంఘాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వివిధ పథకాలతో పెద్దపీట వేస్తుందని అన్నారు. ఇప్పటికే విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 కులాల వారికి లబ్ది చేకూరిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... దేశ ఆర్థిక అభివృద్ధిలో కుల వృత్తుల పాత్ర కీలకమని అయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి, నేతలు ఆనంద్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, నంద కిషోర్, వినోద్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లాల్లో ప్రెషర్ పెంచండి

### ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగించండి
### జలమండలి అధికారులను కోరిన కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్న్యూస్: వేసవికాలంలో ప్రజల తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ శనివారం జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు ఆమె జలమండలి జీఎం హరిశంకర్, డీజీఎం వాహబ్లను కలిసి డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందుల గురించి వివరించారు. ముఖ్యంగా వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని దాదాపు అన్ని బస్తీలు, కాలనీల్లో ఇటీవల నల్లాల్లో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రధానంగా లో ప్రెషర్ కారణంగా ప్రజలకు తాగునీరు సరిగా అందడం లేదని కార్పొరేటర్ అధికారులకు తెలిపారు. దీనిమూలంగా ఎగువ ప్రాంతాల్లో ఉండేవారికి అసలు బిందెడు నీళ్లు దొరకడం గగనమై పోయిందని వాపోయారు. అంతేగాక నీటి సరఫరా వేళలను కూడా కుదించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని నల్లాల్లో నీటి ప్రెషర్ను పెంచడమేగాక నీటి సరఫరా వేళలను కూడా పెంచాలని ఆమె కోరారు. కార్పొరేటర్తోపాటు అధికారులను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ ముదిరాజ్, శ్యామ్రావు, పూజారి బాల్రాజ్, అఫ్సర్ తదితరులున్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; చేవెళ్ల పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారము సరూర్నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశం పాప డమ్స్ హోటల్లో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాటాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

మిగతా 2లో

# నగరానికి నీరందించే అత్యవసర పంపింగ్ ప్రారంభం

- ప్రారంభించిన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి
- 10 పంపుల ద్వారా పంపింగ్
- అవసరమైతే రెండో దశ పంపింగ్కు సిద్ధం
- వచ్చే నెల 15 నుంచి ఎల్లంపల్లి జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్
- మూడు జలాశయాల్లో పుష్కలంగా నీరు
- అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి పంపింగ్
- గతంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 175 ఎంఎల్డీల నీరు సరఫరా
- వినియోగదారులు ఆందోళన చెందొద్దని జలమండలి విజ్ఞప్తి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభమైంది. 10 పంపుల్ని ఉన్నతాధికారుల సమక్షంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైతే.. రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి

మిగతా 2లో

# నగరానికి నీరందించే అత్యవసర పంపింగ్ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి** :కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. వచ్చే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

**ఆందోళన వద్దు!..** ఇదే కాకుండా.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని... హైదరాబాద్ నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. కావున వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు. నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమి నేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి... అక్కంపల్లి బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి.. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ – 1, 2, 3 ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఈ రోజు (తేది: 20.04.2024) నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 127.630 టీఎంసీ, 507.600 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 156.670 టీఎంసీలు, 524.000 అడుగుల నీరు ఉంది.

**గతేడాదితో పోలిస్తే అధికం...** ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తున్నాం. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నాం. 15.04.2024 నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల (30 ఎంఎల్డీలు) నీటి సరఫరా చేస్తున్నాం. వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీరును సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. తేది. 10.04.2024 నుంచి ఉస్మాన్ సాగర్ నుంచి 5 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. రెండు మైక్రో ఫిల్టర్స్ ను ఆక్టివేట్ చేశారు. వచ్చే నెల 5 నుంచి మరో 4 మాడ్యులర్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా 12 ఎంఎల్డీల నీటిని సరఫరా చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ప్రాజెక్టు డైరెక్టర్–2 సుదర్శన్, ట్రాన్స్ మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దృఢమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సీఎంఏ పాత్ర ఎనలేనిది : ఐసీఎంఏఐ అధ్యక్షుడు అశ్విన్‌కుమార్




హైదరాబాద్, 20 ఏప్రిల్ 2024: దృ ఎఢమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్ర ఎనలేనిదని ఐసీఎంఏఐ అధ్యక్షుడు సీఎంఏ అశ్విన్‌కుమార్ జీ దళవాడి తెలిపారు. ప్రభుత్వం, విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, కార్పొరేట్ ప్రపంచానికి సీఎంఏలు బలమైన శక్తిగా ఉన్నారన్నారు. అమీర్ పేటలో గల హోటల్ ఆదిత్య పార్క్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ పాత్ర పూర్తిగా రూపాం తరం చెందిందన్నారు. వ్యాపార కార్యకలాపాలలో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్నారని చెప్పారు. సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి, కార్పొరేట్ అనుకూల విధానాలు, పథకాలను సూచించడానికి వీలు కల్పిస్తుందన్నారు. సీఎంఏలు తమ కార్యకలాపాలు, అంతర్గత నియంత్రణలు, పాలనా ప్రక్రియలు, రిస్క్ మేనేజ్‌మెంట్, నియంత్రణ వ్యవస్థల సమర్థత,ప్రభావాన్ని మూల్యాంకనం చేయడం ద్వారా సంస్థలకు సహాయం చేస్తున్నాయని చెప్పారు. ఖర్చు, ధర, ఆర్థిక, పన్ను విధానాలు రూపొందించడం, పర్యవేక్షించడంతో పాటు సలహా ఇవ్వడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తున్నాయన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ ప్రాముఖ్యం చెందినదన్నారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్ తదితర క్లాస్–1 సేవలతో సమానంగా 1978లో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ కాస్ట్ అకౌంట్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేశారన్నారు. కంపెనీల చట్టం ప్రకారం.. చట్టబ ద్ధమైన కాస్ట్ అకౌంటింగ్ రికార్డులను నిర్వహించ డానికి, ఆడిట్ చేయడానికి సేవా రంగంతో పాటు కొన్ని పరిశ్రమలకు ప్రభుత్వం ఒక నిబంధనను ప్రవేశపెట్టిందన్నారు. సుమారు లక్ష మంది అర్హత కలిగిన సీఎంఏలు, ఐదు లక్షల మంది విద్యార్థులతో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ ఆఫ్ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్‌గా ఎదిగింద న్నారు. ఆర్థిక, పర్యావరణ, సామాజిక సమతుల్య తతో నిలకడగా పని చేయడానికి వ్యయ ప్రయోజ నాలతో వ్యాపార నమూనాలను రూపొందిస్తు న్నాయని తెలిపారు. వ్యాపార సంస్థలకు వృత్తిపర మైన వీక్షణ, నిపుణుల ఇన్‌పుట్‌లు అందించను న్నామని చెప్పారు. ఇది అస్థిర, అనిశ్చిత, సంక్లిష్ట మైన, అస్పష్ట మైన వ్యాపార వాతావరణంలో సమర్థవం తమైన నిర్ణయాలు తీసుకునేలా మేనేజ్‌మె ంట్‌లకు వీలు కల్పిస్తుందని తెలిపారు. ఐసీఎంఏఐ విధాన రూపకర్తలకు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థలకు ఖర్చుతో కూడుకున్న వ్యూహాలు, వ్యవస్థలు, మాన్యువల్‌లను అభివృద్ధి చేయడంలో మద్దతు అందిస్తుందన్నారు. ఇటీవల భారతీయ రైల్వేల కోసం కార్యాచరణ ఆధారిత పనితీరు వ్యయ వ్యవస్థను అభివృద్ధి చేసింద న్నారు. ఇది వివిధ కార్యకలాపాల పనితీరును సరిగ్గా అంచనా వేయడా నికి భారతీయ రైల్వేలకు సహాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' కు మద్దతు ఇవ్వడంలో సీఎంఏలు కీలక పాత్ర పోషిసు ్తన్నాయన్నారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఐదు ట్రిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనకు ఇవన్నీ అవసరమన్నారు. కాలక్రమేణా ఈ వృత్తిలో సానుకూల మార్పు వచ్చిందన్నారు. సీఎంఏలు దేశ నిర్మాణంలో భాగస్వాములుగా మారారన్నారు. కర్మాగారాల్లోని కాస్ట్ అకౌంటెంట్ల నుంచి బోర్డ్ రూమ్ లలోని మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌లకు మారుతోం దని తెలిపారు. పన్నులు, కార్పొరేట్ చట్టాలు, మధ్యవర్తిత్వం, దివాలా,వాల్యుయేషన్, సోషల్ ఆడిటింగ్, ఇండిపెండెంట్ డైరెక్టర్‌షిప్, బ్యాంకింగ్, బీమా వంటి రంగాల్లో ఇప్పుడు సీఎంఏలు పని చేస్తున్నందున మా వృత్తికి అనేక మైలురాళ్లు కూడా ఉన్నాయన్నారు. చాలా వ్యాపారాలు పెద్ద అంతరాయాలు (అస్థిరత, అనిశ్చితి, సంక్లిష్టత, అస్ప ష్టత)ను ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కెపిహెచ్బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ వద్ద చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. తదుపరి జేఎన్టియు సర్కిల్ ఎన్టిఆర్ విగ్రహం వద్ద అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు, ఆర్టిసి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, వేములపల్లి రాజా, ఐనంపూడి శివ సత్యనారాయణ, జాస్తి రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, ఆనందరావు, సాంబశివరావు, అన్నే శాస్త్రి, రామకృష్ణ మెర్ల, కనపర్తి రవిప్రసాద్, కే వి ఆర్ చౌదరి, రాజా, కిషోర్ కొర్రపాటి, యంపరాల సాంబశివరావు, దొరబాబు, నవీన్, వెంకట్, సరళ, కిలారి శివ చౌదరి, నరేంద్ర, హేమంత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి** :బలపరిచినటువంటి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించాలి అని అన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరెంటు పోతే వార్త కానీ ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అని అన్నారు . కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలవక ప్రజలు ఎంతో అవస్థలు పడుతు న్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ ఆరు హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారని, ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, జిల్లెల కృష్ణారెడ్డి, మహేందర్ యాదవ్, మంత్రి రవీందర్ రావు, అంకిరెడ్డి, నియోజకవర్గ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఋషి గుప్త , సుశీల, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్. ..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చం ద్రబాబు నాయుడు శనివారం 75 పుట్టనరోజు సందర్భం గా కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్య క్రమం లో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ జి కె మూర్తి, తెలంగాణా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డ మీద రాములు యాదవ్, సీనియర్ నాయకులు బింగి బిక్షపతి గౌడ్, కొమ్ము ఉపేం దర్, నవీన్ (టీంకు) వెంకటేష్,, శ్రీనివాస్ బొప్పన తదితరులు పాల్గొన్నారు

## గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర చేసిన బిఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ శనివారం గన్‌ఫౌండ్రి డివిజన్ బిర్లా మందిర్‌లోని పలు కాలనీలు,బస్తీల్లో పాదయాత్రచేసి,స్థానికులకు బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులనుచూసి తనను ఎన్నికల్లో ఓటువేసి గెలిపించాలని అయన అభ్యర్థించారు. తనను హైదరాబాద్ ఎం.పి.గా గెలిపిస్తే,స్థానిక బస్తీల అభివృద్ధికి ఏనలేని కృషి చేసి,స్థానిక ప్రజల కష్టాలను తీర్చుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్‌ఫౌండ్రి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు శీలం సరస్వతి,యూత్ అధ్యక్షులు నారాయణబాబు,కార్యదర్శి సురేష్, యూత్ అధ్యక్షులు సందీప్ రాజ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగమ ణి,నాయకులు అమర్,నరేష్,శ్రీకాంత్‌తోపాటు పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ యాదవ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమించి కమిటీ సభ్యులందరికీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేసారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
మేజర్ న్యూస్/ హైదరాబాద్

# టాప్ ఫైవ్‌లో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన పారా సైక్లిస్ట్‌లు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన పారా సైకిలిస్టులు జ్యోతి గదేరియా, అర్షద్ షేక్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ ఫైవ్ లో నిలిచారు. ఉమెన్ ఎలైట్ సీ2 – ట్రాక్ పారా ర్యాంకింగ్స్‌లో జ్యోతి గదేరియా ప్రపంచంలో రెండో స్థానానికి, పురుషుల ఎలైట్ సీ2 – ట్రాక్ పారా ర్యాంకింగ్స్‌లో అర్షద్ షేక్ ఐదో స్థానానికి ఎగబాకారు. మోకాలి పైభాగంలో ఆంప్యూటీ పారా–సైక్లిస్టు. వీరిద్దరి అసాధారణమైన విజయాలు ఈ క్రీడలలో ఉత్సాహాన్ని నింపాయి. జ్యోతి అద్భుతమైన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. కష్టాల నుంచి విజయం వైపునకు ఆమె ప్రయాణం క్రీడ పట్ల ఆమెకున్న మక్కువకు నిదర్శనం. ఇక అర్షద్ షేక్ ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగారు. రాబోయే పారాలింపిక్స్ 2024లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. గతంలో 15వ ర్యాంక్‌లో ఉన్న అర్షద్ 2024 ఆసియా ట్రాక్ పారా–సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అసాధారణ ప్రదర్శనతో ఐదో స్థానానికి చేరుకున్నారు.

భారతదేశంలో నెంబర్ వన్ హ్యాండ్ సైక్లిస్ట్ ప్రశాంత్ సుదర్శన్ అర్కల్ ప్రపంచ వేదికపై ప్రతిభ కనబరుస్తున్నారు. బాల్యం నుంచి పోలియోతో సతమతమవుతున్నారు. అసమానమైన నైపుణ్యం, దృఢ సంకల్పంతో పారాలింపిక్ అర్హత సాధించాలన్న తపనతో ఉన్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, ప్రపంచ కప్‌లు, ఆసియా పారా గేమ్స్, ఆసియా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లతో సహ పలు పారా సైక్లింగ్ ఈవెంట్‌లలో పాల్గొన్నారు. ఇటీవల థాయ్‌లాండ్‌లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ (ఐడబ్ల్యూఏఎస్)లో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఇది భారత్ పారా సైక్లింగ్ జట్టుకు ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. పారాలింపిక్స్ కోసం భారతదేశం తన మొట్టమొదటి సైక్లింగ్ అర్హతను పొందింది. ప్రశాంత్ పారా సైక్లింగ్ ప్రపంచ కప్ బెల్జియం, పారా సైక్లింగ్ ప్రపంచ కప్ ఇటలీలో 2024లో జరగనున్న పారాలింపిక్స్ 2024కి అర్హత సాధించేందుకు పోటీపడుతున్నారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్ జీఎంసీసీవో, ఎన్ఎండీసీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ఎస్ పీ గ్లోబల్ అందిస్తున్న మద్దతుకు అభినందనలను తెలియజేస్తుంది. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మద్దతుతో ప్రతిభావంతులైన పారా సైక్లిస్టులు ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందుతున్నారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) గురించి

ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) అనేది ఒక ఛారిటబుల్ ట్రస్ట్. పారా స్పోర్ట్స్ ప్రపంచంలో





భారత్‌ను సూపర్ పవర్‌గా మార్చడమే ఏఎంఎఫ్ లక్ష్యం. ఇది వైకల్యం ఉన్న వ్యక్తులకు క్రీడా వృత్తిని కొనసాగించేందుకు సహాయం చేస్తుంది. వారికి స్వీయ పోషణను అందిస్తుంది. 2013లో ప్రారంభమైన ఈ ఫౌండేషన్ తక్కువ కాలంలోనే అంచెలంచెలుగా ఎదిగింది. హైదరాబాద్‌లో ఉన్న ఈ ఫౌండేషన్ దేశంలోని ప్రతి మూలకు విస్తరించింది. భారతదేశానికి పతకాలు తెచ్చిన పారా ఛాంపియన్‌లను రూపొందించడంలో దోహదపడింది.

## సియం రేవంత్ రెడ్డిని కలిసిన నాయి బ్రాహ్మణులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని క్యాంపు ఆఫీస్ లో కలవడం జరిగింది. బ్రాహ్మణ సంక్షేమ పరిష్యత్‌ని పునరుద్ధరించాలని కోరుతూ వారికి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరిస్తూ తగిన పరిష్కారం చూపాలని వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. పౌరహిత్యాన్ని కులవృత్తిగా ప్రకటించాలని, బ్రాహ్మణ బందు పేరుతో ఆర్థిక సహకారం అందచేయాలని, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో బ్రాహ్మణులకు పూర్తి సహాయ సహకారాలను అందచేయాలని కోరామని వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాసులు ఒక ప్రకటన లో తెలియచేసారు. అంతేకాక పురోహితులపై, మహిళలపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను అరికట్టాలని కోరుతూ వారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందచేశామని బాలశ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా పాల్గొని ప్రభుత్వం నుండి తప్పకుండా పరిష్కారం అందచేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో బ్రాహ్మణ సంక్షేమ వేదిక సభ్యులు చొప్పకట్ల రాము, పావని శర్మ, నేరెళ్ల మల్లికార్జున్, గొల్లపల్లి ఫణింద్ర, రాఘవశర్మ, చోడవరపు శ్రీనివాసులు,మధుకర్ ఉజ్వలకుమారి,రమణి ,సుబ్రమణ్యశర్మ,సాయిరాం, షాలిని పాల్గొన్నారు.

## ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్పొరేట్ కార్డ్‌ను ప్రారంభించిన థామస్ కుక్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: థామస్ కుక్స్ ఫారెక్స్ ప్రీపెయిడ్ కార్డ్ డేటా కార్పొరేట్ ట్రావెలర్ 50 శాతం కంటే ఎక్కువ వాటాతో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెగ్మెంట్ అని పునరుద్ఘాటిస్తుంది. కార్పొరేట్‌లకు తమ కార్బన్ పాదముద్రను తగ్గించడంలో మద్దతునిస్తూనే దాని మార్కెట్ వాటాను వేగంగా పెంచుకునే వ్యూహంలో, భారతదేశంలోని ప్రముఖ ఓమ్నిచానెల్ ఫారెక్స్ సేవల సంస్థ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, ఎంటర్ప్రైజెస్ ఎఫ్ఎక్స్ – ఒక మార్గదర్శక, పర్యావరణ అనుకూల ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్పొరేట్ కార్డ్‌ను ప్రారంభించింది. వీసా , మాస్టర్ కార్డ్ భాగస్వామ్యంతో, వినూత్నమైన ఉత్పత్తి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. భారతదేశం ఐ ఎన్ సి బహుళజాతి సంస్థలు ఎస్ఎంఈ లలోని వ్యాపార ప్రయాణీకులకు సాధికారత కల్పించడానికి ప్రీమియం ప్రయోజనాల శ్రేణిని అందిస్తోంది.ఈ చొరవ ఇండియా కా ఫారెక్స్ స్పెషలిస్ట్‌గా థామస్ కుక్ స్థానాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఆవిష్కరణ ఉన్నతమైన కస్టమర్ అనుభవంపై కంపెనీ యొక్క నిరంతర దృష్టిని హైలైట్ థామస్ కుక్స్ ఎంటర్‌ప్రైజ్‌ఎఫ్ఎక్స్ కార్డ్ చేస్తోంది అని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# జుబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు ఒక్కటైన వేళ

- యూసఫ్ గూడాలో జుబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ బూత్ స్థాయి పార్లమెంట్ సమావేశం
- దానం నాగేందర్ గెలుపుకు కృషి చెయ్యాలని విజ్ఞప్తి
- పెద్ద స్థాయిలో పాల్గొన్న నవీన్ యాదవ్ అభిమానులు




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేంద్ర ని గెలిపించాలని కోరుతూ జుబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి పార్లమెంట్ సమావేశం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ లోని మహమూద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ జుబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అజారుద్దీన్ ను గెలిపించాలని ఎంత ప్రయత్నం చేసినా ఓడిపోయామని, అందుకు మన అందరి తప్పిదాలు ఉన్నాయని, మరొకసారి సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని చేజారకుండా చూసుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. మనలో మనకు ఎన్ని విభేదాలు ఉన్నా అందరం కలిసి పనిచేసి ఎంపీ స్థానాన్ని ఎక్కువ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. జుబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్ మాట్లాడుతూ జుబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎంతో కష్టపడి పని చేసినప్పటికీ ఎమ్మెల్యే సీటు ఓడిపోవడం జరిగిందని, అందుకు ప్రధాన కారణం నాయకులు మధ్య సఖ్యత లేకపోవడం, బూత్ ఏజెంట్లు సరిగా పని చేయలేదని అందుకే ఓడిపోయామని ఆవేదన చెందారు. ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవాలంటే అన్ని డివిజన్లో నాయకులు కలిసి పనిచేయాలని, అవసరమైతే పాదయాత్ర చేద్దామని, అదేవిధంగా బూతు ఏజెంట్లు నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత తీసుకోవాలని కోరారు. లేనియెడల ఎమ్మెల్యే ఎన్నికల్లో జరిగిన నష్టం తిరిగి ఎంపీ ఎన్నికలలో జరుగుతుందని, ఎమ్మెల్యేగా ఓడిపోవడం మనకు అందరికీ గుణపాఠం అని, మన తప్పిదాలు తెలుసుకొని పట్టుదలతో పనిచేసి సికింద్రాబాద్ పార్లమెంటు సీటు లక్ష మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని అన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యుడు మాట్లాడుతూ అందరం కలిసి పని చేద్దామని విభేదాలు లేకుండా పని చేసి సికింద్రాబాద్ పార్లమెంటు సీటు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, తాను ఆసిఫ్ నగర్ లో రెండుసార్లు, ఖైరతాబాద్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని తాను ఏ పదవిలో ఉన్న ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల తీరుస్తానని, అందుకే నేను ఏ పార్టీలో ఉన్నా ఓటర్లు నా వెంటే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు బూత్ కమిటీ సమావేశంలో నాయకులు విభేదాలు వీడి అందరు కలిసి ఒకే స్టేజి మీదకు రావటం, నాకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .ఇదే విధంగా అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరుగారెంటీలు అమలు పరచాలంటే తప్పకుండా ఎంపీ సీట్లు ఎక్కువ గెలవాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను చైతన్యం పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్ ,యువ నాయకుడు వెంకట్ యాదవ్, బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ,కార్పొరేటర్లు సిఎన్ రెడ్డి ,సంగీత యాదవ్ ,కంటెస్టెంట్ కార్పొరేటర్ భవాని శంకర్, ఉపేందర్ రెడ్డి ,మురళి గౌడ్ ,వడ్డెర జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ,మరియు అన్ని డివిజన్ ల అధ్యక్షులు ,నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## అనుదీప్ దురిశెట్టి,ఎన్నికల రిటర్నింగ్ అధికారి,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

### హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంకు మూడో రోజున నాలుగు నామినేషన్లు దాఖలు-రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకుగాను శనివారం మూడో రోజున మొత్తం నాలుగు నామినేషన్లను సంబంధిత అభ్యర్థులు దాఖాలు చేసినట్లు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. నామినేషన్లను సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీనుంచి పులిపాటి రాజేష్‌కుమార్,సయ్యద్ జమీల్, ఎస్.వి.ఎల్. సుబ్బారావు,ధర్మ సమాజ్ పార్టీ తరపున గడ్డం హరీష్‌లు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## శేరిలింగంపల్లి కొండాపూర్‌లో ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చేయి గుర్తుకు ఓటు వేసి మరోసారి తనకు చేవెళ్ల ఎంపీగా అవకాశం ఇవ్వాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ఓటర్లను కోరారు.శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, అమర్ సొసైటీలోని పలు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరవున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని, కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి 2 పుస్తకాల ఆవిష్కరణ

### సంప్రదాయం..అభ్యు దయం.. ఈ



కవిత్వం..పాట వారణాసి నాగలక్ష్మి మనసు జెండా అని డాక్టర్ కొండపల్లి నీహారిని పేర్కొన్నారు.62కవిత లు ఉన్నాయి.కవిత్వం లో సామాజిక అంశాలు ఉన్నాయని అన్నారు.ప్రేమ కుటుంబ జీవితం ఈ కవిత్వం లో ఉందన్నారు.భాషాభిమానం కవిత్వం లో ఉందన్నారు..కౌమారం ముగిసాక జీవితం దీర్ఘ పోరాటం – అని కొండపల్లి పేర్కొన్నారు.బాహ్యాంతర్గత సంఘర్షణే కవిత్వమని రమా దేవి అన్నారు.మనిషి ఎక్కడ ఉన్నా ఆయన దుఃఖాన్ని రాయడమే కవిత్వం అన్నారు.కవిత్వాన్ని రాసేవారు త్యాగమయులె అన్నారు.వారణాసి ని ఆమె అభినందించారు.సాహిత్యం సమాజానికి మేలు చేస్తుందన్నారు.చదివించే కవిత్వం వారణాసి రాసారని కవి ముఖ్య అతిధి శివా రెడ్డి అన్నారు.స్పందించి రాసిన కవిత్వం ఇది అని అన్నారు.నాయనమ్మ తన తొలి గురువు అని శివారెడ్డి అన్నారు. స్త్రీ కి తాను నమస్కారం పెడతానని శివారెడ్డి అన్నారు.కవి గా తాను కొనసాగటం స్త్రీ వల్లే అన్నారు.స్త్రీ లు రాసే కవిత్వం లో సున్నితత్వం ఉందన్నారు.స్వస్థత లేని జీవితం గడుపుతున్నామన్నారు.వారణాసి మంచి కవిత్వం రాస్తున్నారని అన్నారు. తాను స్త్రీ గా 10 సంవత్సరాలు జీవించి ఉంటే బావుం డును అన్నారు.డాక్టర్ అమృాఎతలత మణి ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.కలవరాలు కలరవాలు కవిత్వం/ శిశిర సుమాలు కథలు 2 వుస్తకాల ఆవిష్కరణ తెలుగు యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది.వారణాసి నాగలక్ష్మి ఈ వుస్తకాలను రచించారు.
:ముషీరాబాప్/ **రవీంద్రభారతి మేజర్ న్యూస్**

## ప్రజలందరి దీవెనలతో గెలుపు ఖాయం - నివేదిత సాయన్న



### కంటోన్మెంట్‌లో జెట్ స్పీడ్‌లో కారు

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ప్రచార రథాలను ప్రారంభించారు. కంటోన్మెంట్ లో కారు జెట్ స్పీడ్ తో దూసుకుపోతందని రావుల శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రజలందరి దీవెనలతో కంటోన్మెంట్ లో గులాబీజెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టీడీపీ అధికారం లోకి రావాలని తిరుమలలో పూజలు నిర్వహించిన టీఎన్టీయుసి మోహన్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధికారం లోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర టీఎన్టీయుసి ఉపాధ్యక్షులు అవ్వారు మోహన్ శనివారం తిరుమల వెళ్లి శ్రీవెంకటేశ్వరుని దర్శనం చేసుకొని ప్రత్యేక వూజలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భం గా చంద్రబాబు నాయుడు కి వుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జరగనున్న ఎన్నికల్లో చంద్రబాబు కి అఖండ విజయం సిద్ధించి, ఆంధ్రా ని దేశం లో అత్యున్నత రాష్ట్రం గా ఆదర్శవంతం గా చెయ్యడానికి కృషి చేస్తారని మోహన్ పేర్కొన్నారు.

# అపూర్వం.. అద్వితీయం..!!

- కాంగ్రెస్ హయాంలో పేదలకు న్యాయం జరగడం లేదు
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత
- క్యాంపెయిన్‌కు జనం బ్రహ్మరథం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 4వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం పండుగలా సాగింది. డప్పు దరువులతో క్యాంపెయిన్ హోరెత్తింది. మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్ తో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. ముదిరాజ్ బస్తీ, యాదవ్ బస్తీ, అంజనమ్మ కాలనీ, దోభీ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఎక్కడ పెద్దవాళ్లు కనిపిస్తే, వాళ్ల ఆశీర్వాదం తీసుకున్నారు. సాయన్న కూతురిగా ఆయన పేరును నిలబెడతానంటూ ప్రజలందరికీ మాట ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు న్యాయం జరగడం లేదన్నారు. గులాబీజెండాతోనే తెలంగాణ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని విన్నవించారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత లాగే.. తాను కూడా ప్రజలం స్తానని వెల్లడించారు. ఇతర పార్టీలు ఎన్ని డ్రామాలాడినా కంటోన్మెంట్ ప్రజలంతా బీఆర్ఎస్ నే నమ్ముతున్నారని నివేదిత స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, రామ్మోహన్, సంతోష్, గణేశ్, ఆనంద్, హ్యాపీ టీమ్ సభ్యులు, మహేశ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





ఫోటో రైటప్: వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో కాలనీ సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, నాయకులు విజయ్ ముదిరాజ్, అంబటి రామకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షులు కోడే సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణ చక్రవర్తి, నేతలు సత్యనారాయణ రాజు, ఉప్పలయ్య, ఎర్ర శ్రీనివాస్‌రావు, కోనేరు సాయి కుమార్, కాలనీ వాసులు తదితరులు.
**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్.**

### కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే

# యువత, మహిళ, రైతు, శ్రామిక వర్గాలకు న్యాయం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర సామాజిక, ఆర్థిక, సంక్షేమ పథకాలను అమలు చేసి యువత, మహిళ, రైతు, శ్రామిక వర్గాలకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం రాత్రి కూకట్పల్లి బాలనగర్ ఫతేనగర్ డివిజన్ల లో నియోజకవర్గ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో పట్నం సునీత మహేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పట్ల సానుకూలత పెంచి, పార్లమెంటు ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ పథకాలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన అదరక బెదరక పార్టీ విజయానికి కృషి చేశారని అలాంటి వారిని పార్టీ తప్పక గుర్తిస్తుం దన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు దళిత బంధు రైతు నేస్తం వంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారు మాత్రమే ఉండాలని గ్రూపులతో తగాదాలతో పార్టీ పరువును దిగజార్చవద్దనీ హెచ్చరించారు.

**కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది : బండి రమేష్**

అనంతరం కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ కార్యకర్తగా ఉండటం గర్వంగా భావిస్తానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని కులాలను అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందని,దేశ ప్రజలను బిజెపి అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిం దన్నారు. పార్టీలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరినీ కలుపుకొని పోతామన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కార్యకర్తలను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ.బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ : కొండా





హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను చెంప దెబ్బలు కొట్టిందన్నారు. పెన్షన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పాత పెన్షన్లను కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలోని కెసిఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాలేకుండా పోయాయన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతానికి పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక దేశం మొత్తంలో కూడా భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతోందని, మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ మొత్తం ఫిర్ ఏక్ బార్.. మోడీ సర్కార్.. అంటూ నినదిస్తోందని, మన రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఈసారి బిజెపికి ఓటేద్దామని నిర్ణయించుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందించిన శ్రీరంగం ఫౌండేషన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని కోరారు. శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం మార్చి నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లయి. సర్వీస్ బోర్డ్ ఆధ్వర్య లో నగరమంతా బాటసారులకు మంచి నీరు ఉచితంగా అందజే స్తున్నారు
ముషీరాబాద్ మేజర్ న్యూస్ :




## హనుమాన్ జయంతి వేడుకలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :హనుమాన్ జయంతి వేడుకలపై ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు, ఉద్యమకారులు, నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానుల తో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.శోభాయాత్రకు వచ్చే భక్తులకు మంచినీరు,ప్రసాదం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.పార్టీలకు అతీతంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే శోభాయాత్ర హనుమాన్ జయంతి రోజు సాయంత్రం వనస్థ లి పురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రామాలయం నుంచి ప్రారంభం అయి సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ముగుస్తుంది అని తెలిపారు.

## కారు దిగి హస్తం గూటికి చేరుతున్న బిఆర్ఎస్ శ్రేణులు



దుందిగల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్లు తంగా లక్ష్మా రెడ్డి, కే. జైరాం,మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రషీద్, సీనియర్ నాయకులు వల్లెపు కృష్ణ గౌడ్, మీర్జా రషీద్ బేగ్, ముప్పా రవికిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## ప్రతి ఒక్కర చేనేతను ఆదరించాలి మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత పూజిత వినయ్

**సత్యసాయిలో జాతీయ చేనేత .. పట్టు వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన షురూ**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - గుజరాత్ నేతృత్వంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన 6 రోజుల రోజుల జాతీయ చేనేత.. పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన ను శనివారం నాడు మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత పూజిత వినయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో సిల్క్ హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. దేశంలో ని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 25వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# వెంకటరమణ కాలనీలో సీతారాముల వారి ఒడి బియ్యం వేడుక

## పాల్గొన్న ఈటెల జమునరాజేందర్, కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో శ్రీ సీతారాముల వారి ఒడి వేడుక కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి జమున, స్థానిక కార్పోరేటర్ ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డిలు హాజరై దేశం కోసం, ధర్మం కోసం, ప్రజా సంక్షేమం కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాలని తద్వారా మోడీని మరోసారి ప్రధాన మంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా విజన్‌తో ముందుకు వెళ్లే ప్రజా నాయకుడు ఈటెల రాజేందర్ అని, అలాంటి ప్రజా నాయకుడిని గెలిపించుకోవాలని కోరారు. గతంలో కరోనా సమయంలో ఎవరు బయటకు రాని సమయంలో కూడా ఈటెల రాజేందర్ ప్రజల్లో తిరుగుత ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశారని ఈటెల జమున గుర్తు చేశారు. దేశం సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలంటే మోడీ నాయకత్వం ఈ దేశానికి అవసరమన్నారు. ఇండియాను ప్రపంచంలో పటంలో 5వ స్తానానికి చేర్చిన మోఢీ వైపు నేడు ప్రపంచం మొత్తం చూస్తుందన్నారు. మహిళల ఆర్థిక, రాజకీయ రంగ అభివృద్ధి కోసం 33 శాతం రిజర్వేషన్లతో పాటు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం 33 రకాల అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిన నాయకుడు నరేంద్ర మోడీ అని ఈటెల జమున వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్త రవీందర్‌గౌడ్, నూత శ్రీనివాస్, కాటం క్రాంతిగౌడ్, కాలనీ అద్యక్షుడు నవీన్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న టీడీపి కార్యకర్తలు
- మిఠాయిలు పంపిణీ చేసిన గద్దె విజయ్‌నేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా నిర్వహించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో టీడీపి కార్యకర్తులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ద్యేయంగా, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరి తపించే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. కార్యక్రమానికి గోవర్ధన్, సుబ్బారావులు ముఖ్య అతిధులుగా హాజరు కాగా కార్యక్రమంలో శ్రీనివాస్, నరేష్‌చౌదరి, ఆనంద్‌నాయుడు, మధు, మల్లేష్, నవీన్, అలీ, రాజేష్, బాల్‌రాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారాన్ని హోరెత్తిస్తున్న కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, 20 ఏప్రిల్ 2024: చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు గేటెడ్ కమ్యూనిటీ సొసైటీ లతో వరుస సమావేశం నిర్వహించారు.మంజీరా డైమండ్ టవర్స్, పాపిరెడ్డి కాలనీలో పర్యటించిన ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. అక్కడి సొసైటీ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కొండా సంగీతా రెడ్డి పిలువునిచ్చారు. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థంతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తున్నారన్నారు. తన భర్త ఎంపీగా ఉన్న కాలంలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు నగర శివారులో అనేక అభివృాఎద్ధి పనులను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బాలికల విద్యాభివృాఎద్ధి కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చేవెళ్ల పరిధిలోని230 ప్రభుత్వ పాఠశాలలో తన సొంత డబ్బుతో ప్రతిరోజు పరిశుద్ధ పనులు చేపడుతున్న విషయాన్ని కొండా సంగీతా రెడ్డి కమ్యూనిటీ సభ్యులకు వివరించారు. ఓపెన్ బోర్ల ద్వారా చిన్న పిల్లల మరణాల నివారించేందుకు తానే స్వయంగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ విధానాన్ని చేపట్టినట్లు ఆమె చెప్పారు. మరోసారి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా నగర అభివృాఎద్ధి, నీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని కొండా సంగీతా రెడ్డి సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు తెలంగాణ మహిళలు, చిరు వ్యాపారులు,రైతులు, మధ్యతరగతి వారి అభివృాఎద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి కొండా సంగీతా రెడ్డి వారికి వివరించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లికి సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక దృక్పథంతో సాహిత్యం రావాలి : నిఖిలేశ్వర్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వ్యక్తి కేంద్రంగా సాహిత్యం వస్తున్న తరుణంలో సామాజిక దృాఎక్పథంతో సాహిత్యం రావాలని ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్ అన్నారు. హోరు గాలి కవితా సంపుటి ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నిఖిలేశ్వర్ హోరు గాలి కవితకి సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనేక రకాలుగా చీలిపోయి ఉన్న సమాజానికి శాంతారావు తనదైన దిశానిర్దేశం చేశారని తెలిపారు.



# 'జై కళాకార్'...కల్చరల్ ఫెస్ట్!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భారత్ ఆర్ట్స్ అకాడమీ,ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జై కళాకార్ నినాదంతో కల్చరల్ ఫెస్ట్ రవీంద్రభారతిలో నిర్వహించారు.జైజవాన్,జైకిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్'గా ఈ కార్యక్రమం జరగడం విశేషం.సంస్థ వ్యవస్థాపకులు కేవీ రమణారావు ఈ వేడుకలను నిర్వహించారు.డా.పేరిన్‌దేవి,మీనాక్షి శివకుమార్,ఆశసింద్రి,కాసుల ఐశ్వర్య,నందిని సౌమ్య,డా.ఎన్.రవివకుమార్,విశ్వాని,అశోక్,మణికంట చక్రవర్తి,రఘుపతి,ఏ.శివకుమార్ తదితర నృత్యగురువులు , వారి శిష్యబృందం ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేసారు. బాలల ఆటాపాట అలరించింది.చకిలం సుధాకర్,వల్లూరి విజకుమార్, మాధవిరెడ్డి,కిరణ్,డా.ఫారిద్ బాబాసాహెబ్,ఎస్ఎస్‌రాజు,ఊర్వశిపటేల్ అతిథులుగా హాజరయ్యారు.జయలక్ష్మిశ్రీనివాస్,నిహారిక,లక్ష్మీసుచరిత తదితరులు పాల్గొన్నారు.

## 'విజయలక్ష్మి వెంకటేశ శతకం' ఆవిష్కరణ నేడు....



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః తెలంగాణ కవులసంఘం,కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన 'విజయలక్ష్మి వెంకటేశ శతకం'పద్యపుస్తకావిష్కరణ సభను నేడు ఏప్రిల్ 21న సా.5గం.లకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు. ఈమేరకు అనుముల ప్రభాకరాచారి(కళాసూర్య), సుతారపు వెంకటనారాయణ(తెలుగు కవులు) ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, మామిడి హరికృష్ణ, సుధామ, విహారి, గిరిజా మనోహర్ బాబు, సురేశ్‌లు అతిథులుగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, సినీగీతవిభావరి ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం - కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## మార్నింగ్ వాక్ కార్యక్రమంలో మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో పట్టం కట్టాలని అందులో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్, మన్సూరాబాద్ పార్కులలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్‌లతో కలిసి మల్‌రెడ్డి రాంరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, ఎస్వీ క్రిష్ణప్రసాద్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల కాగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ పరీక్షలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

**ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ మరియు నీట్ పరీక్ష నారాయణగూడ న్యూ చైతన్య కళాశాలలో నిర్వహణ**

**పరీక్ష పత్రాన్ని ఆవిష్కరించిన ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి చంద్రశేఖర్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎంసెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు, విద్యార్థులకు సమయం వృాఎథా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ముఖ్యమని అన్నారు. వీటన్నిటి పైన ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. శనివారం నారాయణగూడ లోని న్యూ చైతన్య జూనియర్ కళాశాలలో పరీక్షా పత్రాలను ఆవిష్కరించి , విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నీ ప్రొ.చంద్రశేఖర్ అభినందిచారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు మణికంఠ రెడ్డి , వుట్ట లక్ష్మణ్ , మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలని అన్నారు.అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని ,భవిష్యత్తులో సోషల్ ఇంజనీర్లుగా, డాక్టర్లుగా పని చేయాల్సిన బాధ్యత వారి పైన ఉందని వివరించారు. భవిష్యత్తులో మీరు ఉన్నత స్థానాల్లో ఉన్నప్పుడు సమాజంలోని పేద, మధ్యతరగతి ప్రజలను అక్కున చేర్చుకోవాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు , గ్యార నరేష్ ,నెల్లిసత్య , హైదరాబాద్ అధ్యక్షులు చైతన్య యాదవ్ నాయకులు కళ్యాణ్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వేదికగా జాన్సన్ నుంచి మూడు వేల టైల్ డిజైన్స్ ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్; వినియోగదారులకు మరిన్ని ఆధునిక ఉత్పత్తులు అందించడంలో భాగంగా సెరామిక్ టైల్స్ తయారీ కంపెనీ హెచ్ అండ్ ఆర్. జాన్సన్ (ఇండియా) హైదరాబాద్‌లో ఏకంగా మూడు వేల కొత్త టైల్ డిజైన్‌లను ప్రదర్శించింది. ఇక్కడి నోవాటెల్ హోటల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రిజం జాన్సన్ యెక్క విభాగమైన
హెచ్ అండ్ ఆర్ జాన్సన్ (ఇండియా) ఆధ్వర్యంలో మేగా ప్రదర్శన నిర్వహించించి. ప్రిజం జాన్సన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ అగర్వాల్ టైల్ డిజైన్స్ ప్రదర్శన ద్వారా ఆవిష్కరించారు. హెచ్‌ఆర్జే డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈఓ శరత్ చందక్, హెచ్‌ఆర్జే డివిజన్ టైల్స్ బిజినెస్ ప్రెసిడెంట్ విజయ్ మిశ్రా లు కూడా ఆయన తో ఉన్నారు. ఈ సందర్భంగా శరత్ చందక్ మాట్లాడుతూ, ప్రిజం జాన్సన్ అగ్రశ్రేణి బిల్డింగ్ మెటీరియల్స్‌ను ఒకే గొడుగు కింద డెలివరీ చేయడానికి అంకితభావంలో ఉందని, తమ సంస్థ భారతదేశంలో అగ్రశ్రేణి టైల్ కంపెనీలలో ఒకటిగా పేరుగాంచిందని, తమ ఉత్పత్తులు నిత్యం కొత్త వుంతలతో డిజైన్స్ చేస్తుందన్నారు. మా ఈ తాజా టైలింగ్ కలెక్షన్ మా వురోగతిని చాటి చెబుతాయిఅని ఆయన వివరించారు. తాజాగా అందుబాటులోకి తెచ్చిన వాటిలో ప్లస్ వీఈ టైల్స్ కూడా ఉన్నాయి. నెగటివ్ అయాన్లను విడుదల చేయడం ద్వారా ఇది సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ కొత్త తరహా టైలింగ్ పరిష్కారాలను తేవడంలో ఎప్పుడూ తాము అగ్రస్థానంలో ఉంటామని చెప్పారు. మా బ్రాండ్ జీవనశైలిని మెరుగుపరచడమే కాదు, పరిశుభ్రత, పర్యావరణానికి



పెద్దపీట వేస్తుందని వివరించారు. ఆవిష్కరణలకు తమ కంపెనీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని విజయ్ మిశ్రా, అధ్యక్షుడు హెచ్ అండ్ ఆర్. జాన్సన్ (భారతదేశం) టైల్స్ సేల్స్ డివిజన్ ప్రెసిడెండ్ విజయ్మిశ్రా అన్నారు. జాన్సన్కు నవకల్పనలు వృాఎద్ధిచోదకాలని, ఎల్లప్పుడూ అత్యాధునిక డిజైన్లను తీసుకురావడంపై దృాఎష్టి సారిస్తామని అన్నారు. టైల్స్ రంగంలో దీనికి 66 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని, టైల్స్, శానిటరీవేర్, బాత్ ఫిట్టింగ్‌లు ఇంజనీర్డ్ మార్బుల్, క్వార్ట్జ్‌లను అందిస్తుంది. హెచ్‌ఆర్జేకి నాలుగు ఉప-బ్రాండ్‌లు జాన్సన్ టైల్స్, జాన్సన్ పోర్సెలానో, జాన్సన్ మార్బోనైట్ జాన్సన్ ఉన్నాయన్నారు.

# అందుబాటులో ఉండే నాయకుడు కేవీఆర్ : కొండా సంగీత రెడ్డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాత్రమేన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. శనివారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ లోని మై హోమ్ నవద్వీప కమిటీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తారని ఆమె చెప్పారు. చేవెళ్లలో మరోసారి గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో స్థానిక సమస్యల అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. మే 13ను హాలిడే కాకుండా పోలింగ్ డేగా భావించాలని కొండా సంగీతా రెడ్డి కోరారు. ఆ రోజున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి వచ్చి భారతీయ జనతా పార్టీకి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. బలమైన దేశంగా భారతదేశం విలసిల్లడానికి ప్రజలంతా బిజెపిని గెలిపించాలని కోరారు. మరోసారి నరేంద్ర మోడీ దేశానికి ప్రధాని కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ ల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చారని కానీ ఆ గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని కొండా సంగీతారెడ్డి ఆరోపించారు. ఈ సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజా సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# గీతమ్‌కు ఐసీఎస్ఎస్ఆర్ పరిశోధనా ప్రాజెక్టు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎం. జయశ్రీకి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని బిజినెస్ స్కూల్ ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు,'పర్యావరణం, సామాజిక, పాలన (ఈ ఏస్ జీ)లతో పాటు సంస్థ పనితీరు అధ్యయనం: భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నుంచి అనుభానిక సాక్ష్యం' పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పర్యావరణ, సామాజిక, పాలనా కారకాలు, ఫార్మాస్యూటికల్ కంపెనీల పనితీరు మధ్య పరస్పర సంబంధాన్ని పరిశోధించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె తెలియజేశారు. ఈ పరిశోధనలో ఈ ఎస్ జీ, సంస్థ పనితీరు యొక్క ద్వి-దిశాత్మక ప్రభావాన్ని అన్వేషిస్తుందన్నారు. ముఖ్యంగా, ఈ అధ్యయనం భవిష్యత్ తరాల ప్రయోజనాలను కాపాడే ఆవశ్యకతను పరిష్కరించడం ద్వారా సామాజిక ఔచిత్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఏడాది కాల వ్యవధితో చేపట్టే ఈ ప్రాజెక్టుకు రూ.8 లక్షలను గ్రాంటుగా ఐసీఎస్ఎస్ఆర్ మంజూరు చేసినట్టు డాక్టర్ దివ్య కీర్తి వివరించారు. ప్రొఫెసర్ ఎం. జయశ్రీ. ప్రధాన పరిశోధకురాలిగా సంస్థ పనితీరుపై ఈఎస్ జీ రిపోర్టింగ్ ప్రభావాన్ని పరిశీలించడానికి నాయకత్వం వహిస్తారన్నారు.ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను సరిశోధనా సిబ్బంది అవసరం ఉందని, మేనేజ్మెంట్, కామర్స్ మాస్టర్స్ డిగ్రీతో పాటు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎంఫిల్/పీహెచ్ డీ కలిగిన ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ దివ్య కీర్తి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం mangala(@gilam edu ద్వారా ప్రొఫెసర్ ఎం.జయశ్రీని సంప్రదించాలని సూచించారు.ఐసీఎస్ఎస్ఆర్ నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ జయశ్రీని గీతం హైదరాబాద్ అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు అభినందించి, నిర్ణీత గడువులోగా పరిశోధనా ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



డండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను తన దృాఎష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదే విధంగా పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటా : కోన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృాఎష్టికి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృాఎష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృాఎషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

# పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత : మూడే రవి నాయక్




నిజాంపేట్ మేజర్ న్యూస్ :పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృాఎద్ధి చెందుతుందని, ఆర్థికపరంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు తమ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా నిలుస్తుందని ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. శనివారం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కడపల్లిలోని ఆరోరా పి.జి కాలేజ్ లో సాదుర్ల సౌమ్య అనే పేద విద్యార్థికి ఎం.ఎస్.సి బయోకెమిస్ట్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఆ విద్యార్థినికి దాత కొమరవోలు లావణ్య పుట్టినరోజు సందర్భంగా రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భరత్, భాస్కర్, మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 23న పార్టీల కతీతంగా వనస్థలిలో శోభాయాత్ర

● యాత్ర శాంతియుతంగా ప్రశాంతంగా సాగిద్దాం ● భక్తులకు మంచినీరు, ప్రసాదాలు అందజేద్దాం

● అభిమానులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 23 తేదీన వనస్థలిపురంలో పెద్ద ఎత్తున నిర్వహించే మనుమాన్ శోభాయాత్ర నేపద్యంలో శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలోని మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించే ఈ యాత్రలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఈసందర్బంగా ఎమ్మెల్యే సూచించాఉ. పార్టీలకు అతీతంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శోభయాత్రకు విచ్చేసే భక్తులకు మంచినీరు, ప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గరుద్వారా రామాలయం నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్ర వనస్థలిపురం పోలీస్‌స్టేషన్, రెడ్ వాటర్ ట్యాంక్, ఎన్జీఓస్‌కాలనీ, ఎస్‌కెడినగర్ చౌరస్తాల మీదుగా సాహెబ్‌నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ముగుస్తుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రజల మన్ననలు పొందాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, ఆ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తూ వారి మన్ననలు పొందాలని కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మూడో డివిజన్ కాంగ్రెస్ నాయకులు బికన్ షా పుట్టినరోజు సందర్భంగా శనివారం కొలను శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన షేక్ రఫీయ బేగం 2వ డివిజన్ ఇంచార్జ్ వీరబాబు డివిజన్ ప్రెసిడెంట్ చందు, ప్రశాంత్ ఆదిరెడ్డి ఫణిగుప్త తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

**రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, ఆయా డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ,గౌరవ అధ్యక్షులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు, వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని అన్నారు. ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాం అని అన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృాఎద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని , బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృాఎషి తో పని చేద్దాం అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు సంజీవ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్ , బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ,రాజు నాయక్, లక్ష్మీనారాయణ, భాస్కర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాల హరీష్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, భిక్షపతి ముదిరాజు, మోహన్ ముదిరాజు, సత్యనారాయణ, చిన్న మధుసూదన్ రెడ్డి, సంతోష్ రావు, జోగిపేట్ భాస్కర్, పోతుల రాజేందర్ ,జోగిపేట్ బాలరాజు, కాశినాథ్ యాదవ్, నిమ్మల రామ కృాఎష్ణ గౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, కిషన్, ఎల్లం నాయుడు, జమీర్, సబీర్, కాసాని శంకర్,రాజయ్య, గోపాల్ యాదవ్, చంద్రిక ప్రసాద్ గౌడ్,మంజుల తదితరులు పాల్గొన్నారు

# కార్వాన్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్‌ః బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత కార్వాన్ నియోజకవర్గంలోని కార్వాన్ జోషివాడి,అవ్లాపూర్,తాళ్ళగడ్డ,విశ్వేశ్వర్‌నగర్,ఉప్పర్‌బస్తీ,రాంసింగ్‌పురా, గుడిమల్కాపూర్ తదితర బస్తీల్లో పాదయాత్రచేసి, స్థానికులనుకల్సి వచ్చే పార్లమెంట్ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీ గుర్తు కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.మజ్లీస్ పార్టీ హిందూవులపట్ల దాగుడుమూతలు ఆడుతుందని, హిందూవుల ఓట్లను చీల్చి పాతబస్తీలో మజ్లీస్ పాగా వేస్తుందని ఆమె ఆరోపించారు. ఈసారి జరిగే ఏన్నికల్లో ముస్లీంలు కాంగ్రెస్ పార్టీవైపు కాస్త మొగ్గు చూపుతుండడంతో, ఈసారి మజ్లీస్ పార్టీకి ఓటమి ఖాయమని ఆమె జోస్యంపలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్వాన్ ఇన్‌ఛార్జీ అమర్‌సింగ్‌తోపాటు పలువురు బి.జె.పి. నేతలు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా శంభీపూర్ కార్యాలయంలో ఎమెల్సీ శంభీపూర్ రాజు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలువుకు కృాఎషి చేయాల్సిందిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు కోరడం జరిగింది.

# చేనేత బకాయిల విడుదల హర్షనీయం

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: చేనేత కార్మికుల బకాయిలకు సంబంధించి మొదట విడుతగా 50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడాన్ని బీసీ రాజ్యాధికార సమితి స్వాగతించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ మేరకు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఓ ప్రకటనలో కృాఎతజ్ఞతలు తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫాంల తయారీకి 47 కోట్ల అడ్వాన్సుతో పాటు నూలు కొనుగోలు, సైజింగ్ కు మరో 14 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరకు సంబంధించి మొత్తం 351 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మిగతా బకాయిలను కూడా త్వరలో విడుదల చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని దాసు సురేష్ కోరారు. సిరిసిల్ల చేనేత పరిశ్రమ స్వయం అభివృాఎద్ధి చెందకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకే పరిమితం చేసిందని విమర్శించారు. ఇవుడు కేటీఆర్ మొసలికన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల చేనేత పరిశ్రమ పూర్వ వైభవం సాధించేలా ప్రభుత్వం చర్య లు తీసుకోవాలని కోరారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## • శ్రీ గణేష్ • వార్డ్ 3 కార్యాలయం ప్రారంభం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; నేడు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్-3 కార్ఖానాలో వార్డ్ పార్టీ కార్యాలయాన్ని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే తాను మరియు మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిచిన వెంటనే ఇందిరమ్మ స్ఫూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు నియోజకవర్గం అభివృాఎద్దె ద్వేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృాఎద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఆరవ వార్డులో ఆకర్షనీయంగా జరిగిన ప్రచారం



డిప్యూటీ సిటీ ఇన్చార్జ్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు ప్రచారంలో అపూర్వ స్పందన లభిస్తోంది. తాజాగా ఆరోవార్డులో నివేదిత క్యాంపెయిన్ చేశారు. మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. సిఖ్ విలేజ్ తో పాటు పలు కాలనీలు, బస్తీల్లో ప్రజలను కలుస్తూ ముందుకు సాగారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులను నివేదిత అడిగి తెలుసుకున్నారు. ఒకే ఏడాదిలో ఇద్దరిని కోల్పోయిన సాయన్న కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. తనను ఆశీర్వదిస్తే సాయన్నలాగే ప్రజాసేవ చేస్తానని నివేదిత తెలిపారు.

## శ్రీమహావీరుడి జయంతిని పురస్కరించుకుని మజ్జీగను వితరణ చేసిన జస్మత్ పటేల్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః శ్రీమహావీరుడి జయంతిని పురస్కరిచుకుని శనివారం కాచిగూడ జైన్ సంఘ్ ఆధ్వర్యంలో పాదచారులకు,కార్మికులకు మజ్జీగను పంపిణీ చేశారు.ఈపంపిణీ కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్ పాల్గొని మజ్జీగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దినేష్ గోసర్,రిధేష్ జాగిర్దార్, రమేష్ చోవాటియా, లలిత్ ఛోకా,పంకజ్ వాణిగోత,మణిలాల సావ్లా,సురేష్ గాలా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం బషీర్బాగ్లోని పాత పోలీస్ కమీషనరేట్లో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జయంతి నిర్వాహకులతో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర బజరంగ్ దళ్ నేతలు,విశ్వ హిందూ పరిషత్ నేతలు,బల్దియా,ఆర్. అండ్ బి.,అగ్నిమాపక,విద్యుత్, ఈ.ఎం.ఆర్.ఐ.,ఆర్టీసి, జలమండలి,రవాణా,వైద్య ఆరోగ్య శాఖ, ఆర్గనైజర్లు,హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ల పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 23వ తేదిన నిర్వహించే హనుమాన్ జయంతి శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా నిర్వాహకులు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి కోరారు. ర్యాలీలో డి.జె.టపాసులు కాల్చరాదని,నిషేధిత బ్యానర్లను ప్రదర్శించరాదని, నియమిత సంఖ్యలోనే వాహనాలు ర్యాలీలో పాల్గొనాలని,ప్రజలకు ఏలాంటి ఇబ్బందికలుగకుండా చూడాలని, డ్రోన్ కెమెరాలకు ఏమాత్రం అనుమతి లేదని,పుకార్లు,వదంతులను ఏమాత్రం నమ్మరాదని ఆయన కోరారు. అనంతరం నిర్వాహకులతో,పోలీసు ఉన్నతాధికారులతో,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతోకల్సి శోభయాత్ర బయలుదేరే ఊరేగింపు మార్గంను పరిశీలించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,బల్దియా జోనల్ కమీషనర్ రవి కిరణ్,డి.సి.పి.లు,నిర్వాహకులు యు. శివరాములు, బాలస్వామి,పండరినాథ్,మహేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్ ఛార్జ్గా షేఖ్ షాజహాన్

### మల్కాజ్ గిరిలో బిజెపి అభ్యర్థి ఈటల గెలుపు ఖాయం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్ ఛార్జ్ గా బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయక్ షేఖ్ షాజహాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి తనను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అప్సర్ పాష, మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి లకు కృాఎతజ్ఞతలు తెలిపారు. 19 81లో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ రెండు సీట్లతో ప్రారంభమైన నేపథ్యంతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఘనత ను ఆయన గుర్తు చేశారు. మూడోసారి దేశంలో భారతీయ జనతా పార్టీ నేతృాఎత్వంలోని ఎన్డీఏ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అతిశక్తివంతమైన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో ఈటెల రాజేందర్ గెలువు కోసం అన్ని వర్గాలను కలిసి మద్దతు కోరి ఆయన గెలువుకు శాయశక్తులకు కృాఎషి చేస్తానని ఈ సందర్భంగా షేఖ్ షాజహాన్ తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్.. సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభ కు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజానీకాన్ని, కార్మికవర్గాన్ని బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికల వేళ వికసిత్ భారత్, సుస్థిర అభివృాఎద్ధి. రామరాజ్య స్థాపన వంటి మాటలు చెప్పి మూడోసారి అధికారాన్ని దక్కించుకోవడం కోసం బిజెపి జిమ్మిక్కులు ఆడుతుంది.తెలంగాణ రాష్ట్రంలో భువనగిరిలో మాత్రమే సిపిఎం పార్టీ పోటీ చేస్తుంద ని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నరసింహారావు , సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ గారు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, చింతల యాదయ్య,వినోద, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాసులు, రాజశేఖర్, లక్ష్మణ్, సబితా, సృాఎజన, ఎర్రం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్. పార్టీ ప్రచార రథాలను ప్రారంభించిన నాంపల్లి ఇన్ఛార్జీ సిహెచ్. ఆనంద్కుమార్గౌడ్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్కు మద్దతుగా ఏన్నికల ప్రచారం నిర్వహించేందుకు బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్ఛార్జీ సిహెచ్.ఆనంద్కుమార్గౌడ్ ఆధ్వర్యంలో ఏన్నికల ప్రచార రథాలను ఆయన బి.ఆర్.ఎస్. పార్టీ రెడ్హిల్స్ డివిజన్ అధ్యక్షులు అహ్మద్ అలీ,పార్టీ నేతలతోకల్సి లాంఛనంగా ప్రారంభించారు.

## మంగళ్హాట్ డివిజన్లో పర్యటించిన బిఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ గోషామహల్ నియోజకవర్గంలోని గుఫానగర్,శివజీ విగ్రహం,ఆర్.కె.పేట్, మంగళ్హాట్, జాలీ హనుమాన్,పురానాపూల్ గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో పాద యాత్రచేసి,స్థానికులనుక ల్సి బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి,తనను గెలిపి ంచాలని ఆయన అభ్యర్థించారు. తాను ఈ ఏన్నికల్లో గెలిస్తే ఏవరు చేయనని విధంగా బస్తీలను అభివృద్ధిచేసి చూపిస్తానని ఆయన బస్తీవాసులకు తగిన హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో బి.ఆర్.ఎస్. నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సనత్నగర్, మేజర్న్యూస్ :కుటుంబ సభ్యులతో కలిసి శ్రీనివాసుడిని దర్శించుకున్న మాజీమంత్రి తలసాని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తెల్లవారుజామున సుప్రభాత సేవ సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.